ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.02.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న రాత్రి వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో సమావేశం అయ్యారు.

2. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి రెండవ పర్వత సొరంగం పనులు విజయవంతంగా పూర్తయినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

3. మణిపూర్ బిజెపి శాసనసభాపక్ష నాయకుడిగా యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ తెలిపారు.

4. ICC అండర్-19 వన్డే క్రికెట్ వరల్డ్ కప్‌లో భాగంగా ఈరోజు హరారేలోని స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగే రెండో సెమీ ఫైనల్ మ్యాచ్లో భారత్, ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడుతుంది.

**JAISHAKAR-US VISIT**

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న రాత్రి వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో సమావేశం అ య్యారు. తమ మధ్య ద్వైపాక్షిక సహకారం , ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయని జైశంకర్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా వాణిజ్యం , ఇంధనం,

అణుశక్తి, రక్షణ, కీలక ఖనిజాలు , సాంకేతికత వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఉమ్మడి ప్రయోజనాల దిశగా వివిధ యంత్రాంగాల ద్వారా త్వరలోనే సమావేశాలు నిర్వహించాలని ఇరువురు నేతలు అంగీకరించారు. ఈరోజు ఖనిజాల మంత్రిత్వ స్థాయి సమావేశానికి హాజరయ్యేందుకు జైశంకర్ అమెరికాలో పర్యటనలో ఉన్నారు.

**NSD**

**PM-NDA MEETING**

భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని , దాని ఫలితంగా ఇప్పుడు రెండు దేశాల మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అ న్నారు. పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎన్‌డీఏ ఎంపీలను ఉద్దేశించి నరేంద్రమోదీ మాట్లాడుతూ... ఈ వాణిజ్య ఒప్పందం - అనుకూల ఆర్థిక వాతావరణాన్ని సృష్టించడంతో పాటు , అంతర్జాతీయ వాణిజ్య చర్చల్లో స్థిరమైన , సమతుల్య దృక్పథాన్ని ప్రతిబింబించిందని చెప్పారు. సుంకాల అంశంపై ప్రతిపక్షం విమర్శలు చేసినప్పటికీ ప్రభుత్వం సహనంతో వ్యవహరించిందని , ఆ ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు.

**NSD**

**GOYAL-INDIA US EARLY**

భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం - దేశ జాతీయ ప్రయోజనాలను కేంద్రంగా, భవిష్యదృష్టితో కూడిన వాణిజ్య ఒప్పందమని - కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ స్థితిని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో చర్చలు జరిపి , వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించే ఒప్పందాన్ని సాధించిందని చెప్పారు. అధిక పరస్పర సుంకాలు, సంక్లిష్ట చర్చలు , సవాళ్లు ఉన్నప్పటికీ , భారత్ తన ప్రయోజనాలను విజయవంతంగా పరిరక్షించడంతో పాటు న్యాయమైన , సమతుల్య మార్కెట్ ను కూడా

నిర్ధారించిందని మంత్రి పేర్కొన్నారు. దేశంలో రైతులు , మత్స్యకారులు, ఎంఎస్ఎంఈలు, మహిళా పారిశ్రామికవేత్తలు, యువతకు ఈ ఒప్పందం కొత్త అవకాశాలను సృష్టిస్తుందని గోయల్ తెలిపారు.

S/B – పీయూష్ గోయల్

**NSD**

**VAISHNAW-TUNNEL BREAKTHROUGH**

మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి రెండవ పర్వత సొరంగం పనులు విజయవంతంగా పూర్తయినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. బుల్లెట్ రైలు కారిడార్‌లో ఇది ఒక కీలక మైలురాయని ఆయన వెల్లడించారు. ఈ సొరంగం 454 మీటర్ల పొడవు, 14.4 మీటర్ల వెడల్పుతో నిర్మించారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి అప్ , డౌన్ ట్రాక్‌లు రెండూ ఈ సొరంగం నుండే వెళ్తాయి. పనులను వేగంగా పూర్తి చేస్తున్న బృందాన్ని మంత్రి అశ్విని వైష్ణవ్ అభినందించారు. దేశపు మొట్టమొదటి హై-స్పీడ్ రైల్ ప్రాజెక్టును ప్రపంచమంతా గమనిస్తోందని, ఈ ఏడాది జనవరి 2న మొదటి సొరంగం పనులు పూర్తి కాగా , కేవలం ఒక నెల వ్యవధిలోనే ఈ రెండో మైలురాయిని చేరుకోవడం విశేష మని మంత్రి తెలిపారు . ఈ ప్రాజెక్టు కోసం ఉపయోగిస్తున్న అధునాతన నిర్మాణ సాంకేతికతలు , భారీ యంత్రాలు మన దేశంలోనే తయారైనవని మంత్రి తెలిపారు. హై-స్పీడ్ రైలు సేవలను 2028 నాటికి థానే వరకు , 2029 నాటికి ముంబై వరకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

**బైట్ ... అశ్విని వైష్ణవ్**

**NSD**

**BJP-MANIPUR**

మణిపూర్ బిజెపి శాసనసభాపక్ష నాయకుడిగా యుమ్నాం ఖేమ్‌చంద్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిన్న న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్

తెలిపారు. ఖేమ్‌చంద్ సింగ్‌కు ఉన్న అపారమైన అనుభవం , అంకితభావం, బలమైన నాయకత్వం - పార్టీని మరింత బలోపేతం చేస్తాయని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సహాయపడతాయని తరుణ్ చుగ్ పేర్కొన్నారు. సింగ్జామీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఖేమ్‌చంద్ సింగ్ , గతంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా కూడా పని చేశారు. గతేడాది ఫిబ్రవరిలో ఎన్. బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసినప్పటి నుండి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది.

**NSD**

**PREZ – ODISHA**

సాంకేతిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, సమాజంలోని అన్ని వర్గాలు కలిసి పురోగమించినప్పుడే దేశం వేగవంతమైన శ్రేయస్సును సాధించగలదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఒడిశాలోని బాలాసోర్‌లో ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ప్రసంగి స్తూ... పట్టభద్రులైన విద్యార్థులు సామాజిక బాధ్యత వహించాలని, దేశ నిర్మాణంలో చురుకుగ్గా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈరోజు శ్రీ జగన్నాథ ఆలయాన్ని దర్శించుకోవడానికి రాష్ట్రపతి పూరీకి వెళతారు.

NSD

**JAL SHAKTI-MEETING**

కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ 'జల సంచయ్ జన్ భాగీదారి' కింద గుజరాత్ లోని వివిధ జిల్లాల్లో జరుగుతున్న పనుల పురోగతిని ఆన్‌లైన్ లో సమీక్షించారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సహ-అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్లందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని , వివిధ ప్రభుత్వ పథకాలను అనుసంధానించాలని , CSR నిధులను ఉపయోగించి భారీ స్థాయిలో వర్షపు నీటి నిల్వ , భూగర్భ జలాల సంరక్షణ చేపట్టాలని కలెక్టర్లను కోరారు. నీటి సంరక్షణ పనుల సమర్థవంతమైన ప్రణాళిక, అమలు కోసం

జిల్లాలకు జలశక్తి మంత్రిత్వ శాఖ సాంకేతిక సహాయాన్ని కూడా అందిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. నీటి సంరక్షణ కార్యకలాపాల కోసం ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి 50 లక్షల రూపాయలను కేటాయించాలని సూచించినట్లు తెలిపారు.

**NSD**

**PM- PARIKSHA PE CHARCHA**

ఈనెల 6న ప్రసారం కానున్న 'పరీక్షా పే చర్చ ' ప్రత్యేక ఎపిసోడ్‌ను వీక్షించాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పౌరులను కోరారు. భారతీయ యువతతో సంభాషించడం తనకు ఎంతో ఉత్తేజాన్నిస్తుందని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొన్నారు. ఒత్తిడి లేని పరీక్షల ప్రాముఖ్యతను గురించి చెబుతూ మోదీ.. సవాళ్లను అధిగమించడం , సమతుల్యతను కాపాడుకోవడం , ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడంపై తన సలహాలు , సూచనలను విద్యార్థులతో పంచుకు న్నట్లు చెప్పారు. ఈ ఏడాది దేవ్‌మోగ్రా , కోయంబత్తూర్, రాయ్‌పూర్, గువహటి రాష్ట్రాల విద్యార్థులతో ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్ లో ముఖాముఖి సమావేశాలు నిర్వహించినట్లు నరేంద్రమోదీ తెలిపారు.

**NSD**

**U19 WORLD CUP CRICKET**

ICC అండర్-19 వన్డే క్రికెట్ వరల్డ్ కప్‌లో భాగంగా ఈరోజు హరారేలోని స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగే రెండో సెమీఫైనల్ మ్యాచ్లో భారత్, ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు శుక్రవారం జరిగే ఫైనల్ లో ఇంగ్లాండ్‌తో తలపడుతుంది.

NSD

**MK MP-II 04.02.2026**

**JAISHAKAR-US VISIT**

External Affairs Minister S Jaishankar met US Secretary of State Marco Rubio in Washington last night ahead of the critical minerals ministerial scheduled for today. In a social media post, Dr Jaishakar said that he was

delighted to meet him. The External Affairs Minister said a wide ranging conversation that covered our bilateral cooperation agenda, regional and global issues.He also said facets of India - US Strategic Partnership discussed included trade, energy, nuclear, defence, critical minerals and technology. He also said that they agreed on the early meetings of various mechanisms to advance our shared interests. US Principal Deputy Spokesperson Tommy Pigott in a read out said that the Secretary and External Affairs Minister discussed formalizing bilateral cooperation on critical minerals exploration, mining, and processing. Secretary Rubio and Minister Jaishankar welcomed the trade deal reached between President Trump and Prime Minister Modi. The two leaders emphasized the importance of their democracies working together to unlock new economic opportunities and advance our shared energy security goals. Secretary Rubio and Minister Jaishankar concluded their meeting by expressing their commitment to expanding bilateral and multilateral cooperation through the Quad. They acknowledged that a prosperous Indo-Pacific region remains vital to advancing our shared interests.

The meeting came during Dr Jaishankar's three-day visit to the United States and a day after India and the US announced a trade deal under which Washington agreed to cut tariffs on Indian goods to 18 per cent.

The United States is set to host the inaugural critical minerals ministerial today in Washington DC, bringing together delegations from more than 50 countries to deepen cooperation on securing and diversifying global critical mineral supply chains.

Earlier Dr. Jaishankar also met US Treasury Secretary Scott Bessent, with the two sides discussing ways to advance the India-US economic partnership and strengthen strategic cooperation. In a social media post, he said had a useful discussion with Mr Bessent on the advancement of India- US economic partnership and strategic cooperation.

<><>mk/NET/PTI/0547

**MK MP-I 04.02.2026**

**PM- PARIKSHA PE CHARCHA**

Prime Minister Narendra Modi has invited citizens to watch the special Pariksha Pe Charcha episode on Friday. In a social media post, he said, it is refreshing to interact with India's youth. The Prime Minister emphasized on the importance of stress-free exams and shared practical insights on overcoming challenges, maintaining balance, and nurturing confidence. Mr Modi informed that this year the interactive sessions were held with Exam

Warriors in Devmogra, Coimbatore, Raipur, Guwahati, and at 7, Lok Kalyan Marg in Delhi.

**<><>AMAN/SAUMYA/cb/04543HRS**

**MK MP-I 04.2.2026**

**VAISHNAW-TUNNEL BREAKTHROUGH**

Union Railways Minister Ashwini Vaishnaw announced the successful breakthrough of the second mountain tunnel of the Mumbai-Ahmedabad High-Speed Rail (MAHSR) project in Palghar of Maharashtra. This marks a key milestone in the country's ambitious bullet train corridor. This tunnel is 454-metres long with a width of 14.4 metres, and will accommodate both up and down tracks for the Mumbai-Ahmedabad Bullet Train project. Mr Vaishnaw yesterday hailed the entire team for working at a good pace, saying that the entire world is witnessing India's first high speed rail project. He informed that the breakthrough of the second mountain tunnel in Palghar has been achieved within a month with the first breakthrough happening on 2nd January this year.

**(S/B- Vaishnaw in Mail)**

Mr Vaishnaw highlighted that many advanced construction technologies and large machines being used for the project are manufactured in India. He also said the Gujarat section of the bullet train project is expected to begin commercial operations next year. He added that high-speed rail operations are expected to extend up to Thane by 2028, with the corridor reaching Mumbai by 2029.

Speaking on the occasion, Member of Parliament from Palghar Lok Sabha constituency, Hemant Vishnu Savara expressed gratitude to the Railways Minister for the high-speed tunnel breakthrough. He highlighted the district’s rapid development through several key railway projects, including the high-speed rail corridor, the Dedicated Freight Corridor (DFC), and the upcoming Vadhvan Port.

**<><><>ANKIT/0430HRS**

**JEETENDRA:AVINASH NP-I 03-02-2026**

**JAL SHAKTI-MEETING**

Union Jal Shakti Minister C. R. Patil today held an online meeting to review the progress of various districts of Gujarat under Jal Sanchay Jan Bhagidari. The meeting was co-chaired by Gujarat Chief Minister Bhupendra

Patel and was attended by all District Collectors of the state. Addressing the meeting, Mr Patil urged District Collectors to actively utilise MGNREGA funds, ensure convergence of various government schemes, and leverage CSR initiatives to create rainwater harvesting and groundwater recharge structures at scale. He informed that the Jal Shakti Ministry is also providing technical assistance to districts to enable efficient planning and execution of water conservation works.

Addressing the meeting, Gujarat's Chief Minister Bhupendra Patel stated that MLAs have been advised to allocate 50 lakh rupees per constituency from their MLA Local Area Development funds for water conservation activities. He said that the Government of Gujarat is fully committed to the successful implementation of Jal Sanchay Jan Bhagidari and is already actively engaged in its execution across the State.

**SAUMYA/PRIYA/2230HRS**

**NEELAM:: KAMINI DPP 03.02.2026**

**PM-NDA MEETING**

Prime Minister Narendra Modi today said that India's landmark trade agreement with the United States is the result of sustained patience. He said this while addressing NDA MPs at the Parliamentary party meeting today. According to the Sources, the Prime Minister Modi has said that the trade deal has created an economic environment and reflected the Government's consistent and measured approach to global trade negotiations. He said, opposition criticised the tariffs but the Government remained patient and the results are now visible. The Prime Minister said, the world order is changing and its trajectory is increasingly tilting towards India.

**<><>ANUPAM/AKSHIT/1342**

**SANJIO EP-I 03.02.2026**

**GOYAL-INDIA US EARLY**

Commerce and Industry Minister Piyush Goyal today said that the India US Trade Deal is a historic and forward-looking trade agreement that places India's national interest at the centre. He added that the trade deal strengthens the country's position in the global economy. Addressing a press conference in New Delhi, the Minister said that under the decisive leadership of Prime Minister Narendra Modi, India negotiated from a position of strength and secured a deal that reflects the confidence of a rapidly growing economy.

He noted that despite complex negotiations and challenges such as high reciprocal tariffs, India successfully protected its core interests while ensuring fair and balanced market access.

**S/B- PIYUSH GOYAL**

Mr Goyal also highlighted that this agreement will create new opportunities for farmers, fishermen, MSMEs, women entrepreneurs and the youth across rural and urban India. He said that under the deal, India's agricultural interests have been fully safeguarded, and no compromise has been made on the livelihoods of the farmers. The Minister further underlined that the deal stands out as one of the most beneficial trade deals India has secured, clearly reflecting its rising global economic stature.

**PRIYA/SAKEN/PH/1751**

**SANJIO :: SUSHMAA EP-I 03.02.2026**
**PREZ - ODISHA**

President Droupadi Murmu today said India can achieve rapid prosperity only when all sections of society progress together, while protecting the environment with a strong emphasis on technological development. She said Indian universities are playing a crucial role in this national effort and must continue to do so in the future. The President was speaking at the 12th Convocation Ceremony of Fakir Mohan University at Balasore in Odisha this afternoon. She called upon graduating students to uphold social responsibility and contribute actively to nation-building. Urging the youth to work for the welfare of the deprived and marginalized sections, she said success should be guided by a spirit of service and dedication to the nation. President Murmu added that while professional achievements would follow hard work and commitment, social responsibility must remain the guiding value of the youth. During the programme, she also inaugurated the newly constructed 1000-seater auditorium of the university. After attending the Convocation, the President who is on a six-day tour to her home state Odisha since yesterday, flew to Puri to have a darshan of the deities in the Sri Jagannath Temple tomorrow.

**PRAKASH DASH/BHUBANESWAR/MAIL/1832**

**MK MP-I 04.02.2026**
**BJP-MANIPUR**

BJP leader Yumnam Khemchand Singh has been unanimously elected

as the BJP legislative party leader of Manipur. He was elected in the legislative party meeting held at the party headquarters in New Delhi yesterday. In a social media post, Party's General Secretary and central observer appointed for the election of the legislature party leader in Manipur, Tarun Chugh informed about his election. He also noted that under the guidance and leadership of Prime Minister Narendra Modi, Mr Singh's vast experience, unwavering commitment, and strong leadership will further strengthen the party and help fulfill the aspirations of the people of the state.

A two time legislator, Mr Singh is MLA from Singjamei Assembly constituency and also served as a Speaker of the state Assembly. Manipur has been under President's Rule since February last year after the resignation of N Biren Singh as the Chief Minister.

**SAKLEN/cb/0448HRS**

**MK MP-II 04.02.2026**

**U19 WORLD CUP CRICKET**

In the ICC Under-19 ODI Cricket World Cup, India will take on a spirited Afghanistan in the second semifinal at the Harare Sports Club in Harare today. The Indian team has remained unbeaten in the tournament so far. The match will begin at 1 PM IST. The winner will play England in the finals on Friday.

India are the most successful side in the competition's history having lifted the trophy five times that is in 2000, 2008, 2012, 2018 and 2022.

Earlier, defending champion Australia are out of the World Cup after a 27-run defeat against arch-rivals England in the high-voltage first semifinal match at the Queens Sports Club in Bulawayo in Zimbabwe last evening.

Chasing a target of 278 runs, Australia were all out for 250 in 47.3 overs. Opting to bat first, England had scored 277 runs for seven wickets in stipulated 50 overs. England Captain Thomas Rew scored impressive 110 runs off 107 balls.He was adjudged the Player of the Match. This is the third time England has qualified for the U19 World Cup final, after 2022 (runners-up) and 1998 (winners).

NET/0400HRS